రాగము : కన్నడ — ఆదితాళము.

భవహర సురవర గిరిజావరా ! ఓ॥ భవ॥
పవిధర సురనుత పదజలజా ! ఓ
దీనజనావన దీక్షాకరుణాం। భోనిధీ ! పురాణపురుషా !
మానితగుణరత్నాకరా! శ్రీకరా! శుభకరా! దయాకరా॥భవ॥

(పిమ్మటనొకానొక వృద్ధయతీశ్వరుఁడు ప్రవేశించుచున్నాఁడు)

యతి—సిరియాలుం డీమార్గముననే వచ్చుచున్నట్లున్నాఁడు. నే నీతనిగృహంబున కభ్యాగతునిగాఁ బోవుటకు నిక్కడనే యుండెద. (క్షుద్బాధ నటించుచు)

మ॥ అకటా ! నాల్గుదినంబులయ్యెఁగద యాహారంబు సంప్రాప్తమై యిఁక నీయాఁకటిబాధ కోర్వఁగలనా? యీనాఁడునన్ నాకుభు క్తికిఁ గాలంబు గతించిపోయెఁగద క్షుత్పీడన్ శ్రమం బెందుమా నికి భిక్షాన్న మిడంగ దాతయొకఁడేనిన్ లేఁడుగా నూరిలోన్.

సిరి—(ఆకర్ణించి) ఎక్కడి దీయార్తధ్వని! యెవ్వడో యాఁకటికిఁ దపించుచున్నట్లున్నాఁడు. (యతింజూచి)ఆహా! ఈతం డపూర్వ మహిమాతిశయుం డగు నొకానొక దివ్యపురుషుఁడుగాఁ గాను పించుచున్నాఁడు.

సీ॥ చిరకాలవర్ధిత శ్రీతపఃకుజమునన్
బరిపక్వదశనున్న ఫలమనంగ
కమలసంభవదివాకరుల తేజము లొక్క
మొగిఁ దాల్చినట్టి సన్మూర్తియనఁగ
అలరి నావ్రతరక్షణార్థ మేతెంచిన
విమలశివావతారమె యనంగ
మామకపూర్వజన్మకురిపాకఫలంబె
యీరీతి నాఁకు జేకూరెననఁగ

గీ॥ తేజమున మించు నీయతిరాజు నాకు
వెదకఁబోయిన తీవియె పదములఁబడు

చిత్తవృత్తి ననుష్ఠింపుచున్న మన్నియమిత వ్రతంబునకు భంగం బొనరింపఁ గారణభూతులరై, వీసంబైన దోసంబుకుఁ దీసిపోక మోసంబుసేయ దురాలోచన మొనరింపుచు, మీ దంపతులిరువురు నాగోడవయే విచారింపక, నిరుత్తరులైయుండ నేఁ బోవ రాదో? ఆకటిచిచ్చునకు జచ్చు బిచ్చగాని వాకిటఁ బడవేసి, నీవు నీమగనితో నేమేమో గుసగుసలాడుచుండ నేను నెత్తిననోరు పెట్టికొని, మొత్తో యని మొత్తుకొనుచు, నా కేదియుత్తరం బని మిమ్మడుగుట నే త్వరంబడుటగా? నా కెన్నియో నమ్మకములు చెప్పి యెన్నియో యప్రమాణము లాచరించి, నన్నిచ్చట కీడ్చి తెచ్చిన నీ యీమగండు బెల్లము గొట్టిన చట్టాయివలె మౌనముద్ర ధరించి, పీఁడ పోయిన దే చాలు నని, యూరకుండ నింకను నే నిక్కడఁ గూరుచుండి యేల మలమలమాఁడుచు నేవలయు? తెలిగి నీవు పిలిచినప్పు డీ వేమియో నెలిగించుచు నని, కొంతయూనచే నేను నీమాట లాలించినందులకు, "నరమాంస మూరక లభించునా" యని, నాపరిశ్రంబునకుఁ బాము చావకుండను బడితె విఱుగకుండను పచించి, నన్ను మోసగింపఁ బూనినావుగా? (సిరియాఁసుఁజూచి) ఛీ దుర్మతీ! దారింబడిపోవు వాని నట్టుపోనీక, యిచ్చకంబులాడి నామదికి నచ్చంజెప్పి, యింతదూరమునకునున్న నీ యీపాడు గృహంబునకు నన్నీడ్చికొనివచ్చి, యింత కాలంబు మీ భార్యాభర్తలిరువురు లోకరిచెవి నొకరు కొరుకుకొనుచు, వృథాలాపంబులఁ గాలంబుగడపి, తుదకు నీవు చెప్పుటకు మాయుఁగాఁ గపటక్రియాధుర్యయగు నీభార్యకు నన్నేలాగునైన దరిమి వేయు మని యాజ్ఞయిచ్చితివిరా? క్రూరిరా! నా కాహార మెవ్వరియింటను జేకూరకుండ భోజనకాలంబతిక్రమింపఁ జేసితివి గదరా! (దుఃఖముతో) కటకటా! నాదుర్గతి! దైవమా! తాటాకులమంటరీతి నాజఠరంబున నాఁకటిచిచ్చు భగ్గుభగ్గు మని మండుచుండ మాటాడుటకునైన శక్తిలేక అయ్యయో! చూచువారు లేక యాదరించువారు లేక దిక్కుమాలిన పక్షినై

శ్రీరస్తు.

# బుద్ధిమతీవిలాసము.

## పంచమాంకము

రంగము: రాజమార్గము.

( పాఠశాలనుండి మతిమంతుఁడు ప్రవేశించుచున్నాఁడు )

ఏమిచెప్పుదునా మధ్యాహ్నము మీరినను తండ్రిగారు నన్ను భోజనార్థమై పిలిపించినారు కారు. నేఁడును నతిథులెవరును జిక్కరు కాఁబోలు. అక్కటా! వ్రతభంగము సంభవించు కష్టకాలము ప్రాప్తించెనే దైవమా!

చ. అలరులకంటెఁ గోమలములౌ తలిదండ్రులదేహముల్ క్షుధా
కలనఁ గృశింపఁజేసితివిగా నియమంబునకంతరాయమై
నిలిచి యజస్రభోజనమణీకనకాంబరదానతోషితా
ఖిలధరణీసురుం డెవఁడొ గీడ్వఁడె నాతఁడె నేఁడు పోట్లకై.

(పిమ్మట భృంగిరిటుఁడు ప్రవేశించుచున్నాఁడు)

సిరియాళకుమారుఁడీమార్గముననే వచ్చుచున్నాఁడు. వానికడకేగి మాస్వామి యగు పరమేశ్వరుఁడాజ్ఞయిచ్చిన విధంబున వర్తించెదను. (మతిమంతు సమీపించి) అబ్బాయీ! నీ వెవఁడవు?

మతి—నేను రాకుమారుఁడను.

భృంగి—పేరు?

మతి—మతిమంతుం డందురు.

భృం—నీతండ్రి యెవరు?

సిరి—మతిమంతా గుణవంతా॥హా॥మతి॥
క్షితితలమున నెచ్చోట లేని యీచేటునిరనీకు ఈ॥చేటు॥
కుతుకమునంతయుఁ గూలద్రోసెనే కొడుకాయీమానీ॥హా॥నా॥
కొడు॥ మతి॥

మతి—మానిని నేమనకయ్యా ॥అయ్యా॥ మా॥
పూనికమనలనుపుణ్యులఁజేయఁగఁబూనినవాఁడితఁడు॥అయ్యా॥
॥పూని॥ మానితుఁడీయనఘునిచే నేఁడు మన నియమముగడ
తేఱు॥ అయ్యా॥ మనమాని॥

యతి—ఔరా యీపసికూన ఔ॥ రారా॥
ధీరశాంతుఁ డీ ధీనిధిపలుకుల సూరుసుధారసము ॥ఆహా॥ ఊరు॥
ఘోరముజేయఁగ బాలుపడితినే కుటిలుఁడ నిర్దయుఁడ॥ నే॥
॥కుటి॥ ఔరా॥

సిరి—దిక్కెవరు నా కిఁకను॥ కొడుకా॥ దిక్కె॥
మక్కువసుతు నీ మరణమునకు నామానసమెట్లోర్చు హా నా
॥మాన॥
చెక్కునసీ మెడఁబట్టుగఁగ నా చే యెట్లాడునురా కొడుకా॥ చే॥ది॥

మతి—జాగొనరింపకుమయ్యా॥ అయ్యా॥
శ్రీగళు హరుని చిన్మయమూర్తిని చిత్తంబున నిలిపి॥అయ్యా॥
॥ చిత్త॥
రాగబంధముగోసి ఘోరాసిని రాలపువూ నామెడను॥అయ్యా॥
రాలు॥ జాగు॥

యతి—ఓరీపాపిష్టా! నీవు నీసుతుని జంపివేయుసంతలో నే నాఁకటిబా
ధచేఁ జచ్చులాగునసున్నదే? నీ వందుల కే జాగుచేయుచున్నావు.
దగ్గర నున్నారు గనుక నీకుమారునికై మీ రూరక నేడ్చెదరు
గాని నీయింట దిక్కుమాలినపక్షినై యున్న నన్నుఁజూచి యెవ్వ
రేడ్చెదరు? మతిమంతా! నాకు నీతల్లిదండ్రులదుఃఖముతోఁ
బనిలేదు. నా కేదియో చెప్పి నన్ను బంపివేయరాదా? నీవు
కూడ నీచావునకు సందేహముగానొప్పికొనుచున్నట్లున్నాఁడవు.

మతి—దేవా! నా కిం కెక్కడ సందేహము?

మ. ఇది సంపూర్ణకళావిలాసయుతమై యింపొందునీమోము!

బుద్ధి— ...యి

య్యదికారుణ్యసుధారసోదిత సిరిఁజూ కల్పద్రు శ్శాఖియా !

సిరి—ఇదిమదాశ్రిజ్యకిరీటధారణమహోత్కృష్టోత్తమాంగంబ

బుద్ధి— ...హా !

మదనాకార! కుమార! నీ కిటుల సంప్రాప్తించెనే దుర్వ్యథల్.

మతి—తండ్రీ! మీరు నామాట వినరుగా?

సిరి—విన్నాఁడను నాయనా!

మ. సుతమోహప్రవిభిన్నమానసుఁడనై శోకించెదఁ గాక, యం
చితధర్మాకృతి వీవు దక్కుదువె మళ్ళీయుండనా నాకు ? నో
ప్రతిభాత్మా ! సమవేతసాగరమణీప్రాలంబశుంభద్విభా
న్వితభూరాజ్యపురంధ్రి చేరఁ జనునే నిర్భాగ్యదామోదరుఁ.

మతి—అయ్యో! తల్లిదండ్రులారా! నావలనఁగదా మీ కిట్టి పుత్త్రవియోగదుఃఖ మొదవినది? నేను మీకు జన్మింపకుండిన బాగుండునే. అక్కటా! అట్లనరాదు. నేను మీపుత్త్రుఁడనౌటవలనంగదా పరమేశ్వరున కాహారముగ నాశరీరమిచ్చునంతటి మహాపదవి నాకు లభించినది. కాని అమ్మా! మీకుమాత్రము నే మహోపకార మొనర్చినవాఁడనే. నేను పూర్ణాయుష్మంతుఁడనై మీరాజ్యభారమువహించి మిమ్ము సుఖింపఁజేసెదనని నువ్విళులూరుచున్న మీకు నేను నిజముగా నాశాభంగము గావించినాఁడఁగదా! తల్లీ నీఋణం బె నెన్నిజన్మంబులకుఁ దీర్పఁ గోఁగలను?

సీ. పాపాత్ముఁడఁ నన్నుఁ బడయుట కీ వెన్ని
యుపవాసములబాధ లొందితమ్మ
జడుఁడ నీకడుపునఁ బడినప్పు డమ్మరో
యమితమోదమున మిన్నందితమ్మ
పఱచ నే భూమిపైఁ బడినదాదగ నెంతో
ప్రేమచే నన్నిపు పెంచితమ్మ

ఇటు సూదిమోపినంతటి బాధగలుగఁబ్రి
పంచమే యున్నిన క్లేశవైన్న
గీ. కడకు మీ కన్నీళ్ళుచుక్కలను విడిచి
కులము రక్షింపఁగల నంచు కూర్మితోడ
నన్ను రక్షించితివి వేయిగన్ను లుంచి
అమ్మ! నీయాశ నేఁడు నిరాశయయ్యె.
తల్లీ! యిట్లేగదా లోకములోని మాతాపితలు తమసుతుల
వలన సౌఖ్యములు గాంచుట.

మ. తమపుత్రుల్ చిరకాలముల్ బ్రతికి విద్యాసంపదావాప్తిచేఁ
దమ కేమో తలకెత్తిపోతు రని యాత్యంతంబు లోలోన గొంతె
మకోర్కుల్ ప్రచరించుకొంచు నసూరక్క్ బూనుచేరా, కడమో
తమరో పుత్రులోనుండటంచుఁ దలపోతల్ సేయరింతేఁ యుక్.
కావున నింక మీయాస లేమి ప్రయోజనము?

సీ. తనయుండు గల్గలేదనుకొని వెసమాని
తల్లికో! నీపూరకడిల్లవమ్మ
చిరకాలమయ్యె నేఁ జెల్లియంచుఁ దలంచి
తండ్రి! నిశ్చింతతో నుండుమయ్య
కొడుకు గాఁ డాకశత్రుకులజుఁ డం చని యెంచి
చురకత్తి నామెడ నరుకుమయ్య
నీవు తండ్రి వటంచు నేను పుత్రుఁడ నంచుఁ
బ్రేమానుబంధంబు వీడుమయ్య
గీ. నేఁడు మనసత్యనియతి కాపాడుమయ్య
ఈయతీశు నభీష్ట మీడేర్పుమయ్య
లేఁడు మతిమంతు డిఁక లేఁడు లేఁ డటంచు
హృగ్నిరూఢిని నాచింత నీగుమయ్య.

సిరి—హా! దుర్భరము! దుర్భరము!

యతి—రాజా! ఏమిది నీపూరక కాలయాపనము చేయుచున్నావు?
(మతిమంతువైపునకుఁ దిరిగి) కుఱ్ఱా! నీకు మాట లెక్కువ

స్కృతమై పక్వముచేయఁబడిన కుమారుని శరీరామిషంబులోఁ బ్రవేశించుచున్నది. ఇప్పుడు నా కేమి చేయుటకుఁ దోఁచకున్నది. ఇంకను నాకీవృథాయాస మేల? అటుగాదు. నే నిప్పుడధైర్యము వహింపరాదు. ప్రయత్న మాచరించుట సత్పురుష ధర్మము గదా.

మ. అథముం డేపని నైన విఘ్న మగునం చారంభమున్ జేయఁ డీ
పృథివిన్! మధ్యముఁ డాదిఁ బూనినడుమన్ విఘ్నంబుగా మాను; న
త్యధికోత్సాహితుఁ గార్యమెల్ల సఫలంబౌదాక విఘ్నంబు లె
వ్విధి బాధించిన మానఁ డుత్తముఁడె యుర్విన్ గార్యనిర్వాహియై.

కావున నిట్లాచరించెదఁగాక!

(ప్రవేశము- సిరియాళుండును, బుద్ధిమతియును)

సిరి—మునీంద్రా! మాభిక్ష మీ రిఁక నంగీకరింపుఁడు. ఇదిగో మీ గర్హించినవ్రతాన్నము.

యతి—బాగు, సిరియాళా! బాగు.

బుద్ధి—దేవా! నేఁడు మేము నిజముగా ధన్యులమయితిమి. మీవంటి యుత్తమతపోధనులు మావ్రతభోక్తగా లభించుట మాపూర్వభవసంచితపుణ్యవిశేషంబునఁ గదా! మునీంద్రా! నాకుమారుని మారణవిధికిఁ దాము కారణులైతి రని నా కావంతైన మీపై నసూయ లేదు. మీరు తృప్తి చెందిన మాకదియే మోక్షాధారము. భోజనకాల మతిక్రమింపఁ జేసినందులకు నన్ను క్షమింతురుగాక.

యతి—సాధ్వీ! నీవు నన్ను గడుభక్తిఁ గారవించితివి. నావ్రతము నేఁటికి సఫలంబైనది గాని.

గీ. పరులు భుజియింపకుండ నొక్కరుఁడె కుడువ
రాదుగద యాత్మకుక్షింభరత్వమునకుఁ
జూచుకొన కన్యులను ప్రేమఁ జూచు నేను
పుత్త్ర కెవరైన లేక సాపడుట మేలె.

(రాజువంకఁ దిరిగి) ఓరాజా! నీవును వినుము. స్వోదరపోషణకుఁ జూచుకొను నప్పాపాత్ముని జన్మము కాల్పనా? ఒకరినిఁ

